
# చందనోత్సవానికి సమగ్ర ఏర్పాట్లు

**విశాఖలో సమీక్షా సమావేశం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 24 :**రాబోయే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వ హించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది.జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మె ల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. చందనోత్సవం సందర్భంగా భక్తు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, రవాణా, క్యూలైన్లు, పార్కింగ్ వంటి సౌకర్యా లను మెరుగ్గా ఏర్పాటు చేయడంతో పాటు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని సూ చించారు. ముఖ్యంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొ ని తమ తమ విభాగాల ఏర్పాట్లపై వివరాలు అందించారు. జిల్లా యంత్రాంగం సమన్వయం తో పనిచేసి చందనోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు.





## కాఫీ రైతులకు న్యాయం చేయకపోతే జిసిసి డి ఎం కార్యాలయంలో ఆందోళన చేస్తాం.

- ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 24.**

కాఫీ రైతులకు న్యాయం చేయాలని, కొనుగోలు లక్ష్యం పేరుతో కాఫీ రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని దీనిపై చింతపల్లి జిసిసి డిఎం కార్యాలయంలో కాఫీ రైతులతో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాఫీ రైతుల నుంచి గిరిజన సహకార సంస్థ తక్షణమే కాఫీ గింజలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంతవరకు కాఫీ గింజలను కొనుగోలు చేయని సిసిసి పై ఈ నెల 26న చింతపల్లి జిసిసి డిఎం కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం 10 గంటలకు మండల కేంద్రంలో ఉన్న కాఫీ రైతులందరూ పెద్ద ఎత్తున హనుమాన్ జంక్షన్ వద్ద హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థ గిరిజన సహకార సంస్థ ఈ ఏడాది చెర్రీ కాఫీకి 270 రూపాయల ధర ప్రకటించినప్పటికీ రైతుల నుంచి కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కారణంగా రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి వస్తుందని రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. గిరిజన సహకార సంస్థ అపెక్స్ కమిటీ లక్ష్యాలను రుణాలు పూర్తయిన రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ ఇది అవాస్తవమని ఆయన అన్నారు. మండలంలో ఏ గ్రామంలో ఎంతమంది కాఫీ రైతుల దగ్గర కాఫీ గింజలు ఎంత మొత్తంలో కొనుగోలు చేశారు పూర్తి వివరాలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సహకార సంస్థ ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతో కాఫీ రైతులు ఇబ్బందులు పడుతున్నారని గిరిజన సహకార సంస్థ ఇప్పటికైనా ప్రకటించిన ధరకు కాఫీ రైతుల నుంచి వెంటనే కొనుగోలు చేపట్టాలని ఆయన కోరారు. కాఫీ రైతులకు ఇచ్చిన రుణాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో గిరిజన సహకార సంస్థ కాఫీ కొనుగోలు పై పూర్తి వివరాలు వెల్లడించాలని రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## చందనోత్సవం నిర్వాహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదు



**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 24 :** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో జరగనున్న వార్షిక చందనోత్సవా న్ని ఈసారి అత్యంత క్రమబద్ధంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించాలని భీ మిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించా రు.మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన జూమ్ ద్వారా పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. గత ఏడాది చందనోత్సవానికి ముందు రోజు రాత్రి వరకు రూ 1,500, రూ 1,000 టికెట్ల జారీ ఆలస్యంగా జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అలాంటి పరి స్థితులు మళ్లీ పునరావృతం కాకుండా చూడా లని అధికారులకు సూచించారు.టికెట్లను కనీసం మూడు రోజుల ముందుగానే జారీ చేస్తే భక్తులు తమ దర్శన ప్రణాళికను సక్రమంగా సిద్ధం చేసుకోవచ్చని తెలిపారు. టికెట్ల పంపి ణీలో గందరగోళం కారణంగా గతంలో డూప్లికేట్ ఆరోపణలు వచ్చినట్లు గుర్తుచేస్తూ, ఈసారి ప్రతి టికెట్‌కు సంబంధించి స్పష్టమైన లెక్కలు నిర్వ హించాలని అన్నారు.అధిక ధర టికెట్లు కొనుగో లు చేసిన భక్తులకు క్యూ లైన్లలో ప్రాధాన్యం కల్పించాలని సూచించారు. అలాగే ఎన్ని టికెట్లు ముద్రించారు, ఎన్ని పంపిణీ చేశారు అనే అంశాల్లో పూర్తి పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు.భక్తులకు ఎక్కువ సమయం స్వామి వారి నిజరూప దర్శనం కల్పించే విధంగా, తెల్ల వారుజామున తొలి దర్శనాన్ని గంట ముందు గానే ప్రారంభించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. చందనం గట్టిగా ఉంటే దర్శనం ఆలస్యమవుతుందని అర్చకులు తెలియజేసిన నేపథ్యంలో, అంతరాలయ దర్శనాన్ని ఉదయం ఒక గంటకు పరిమితం చేసి, అవసరమైతే సాయంత్రం అరగంట పాటు పునరుద్ధరించే అవకాశాన్ని కూడా సూచించారు.

పూర్తిస్థాయి ఈఓ బాధ్యతలు నిర్వర్తిస్తున్నందు న, ఈసారి చందనోత్సవాన్ని సమర్థవంతంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# స్వర్ణ గ్రామ వార్డుల్లో 465 సేవలు



- అనధికార డిప్యుటేషన్లు రద్దు చేయాలి
- మంత్రి డా. బాల వీరాంజనేయ స్వామి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 24 :**స్వర్ణ గ్రామ--స్వర్ణ వార్డుల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి డా. బాల వీరాంజనేయ స్వామి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్వర్ణ గ్రామ--వార్డుల పనితీరుపై జోనల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఇతర జిల్లా అధికారులతో ఆయ న సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమా వేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసా ద్, స్వర్ణ గ్రామ--వార్డు డైరెక్టర్ శివప్రసాద్, ప్రభుత్వ విప్ పీవీజీఆర్ నాయుడు, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మాట్లాడుతూ, స్వర్ణ గ్రామ--వార్డుల వ్యవస్థ అమల్లోకి వచ్చిన తరువాత ఇదే తొలి సమీక్ష సమావేశమని తెలిపారు. ప్రస్తుతం గ్రామ, వార్డు కార్యదర్శుల ద్వారా మొత్తం 465 రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రతి ఉద్యోగి ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు.గ్రామ, వార్డు కార్యద ర్శుల అనధికార డిప్యుటేషన్లను వెంటనే రద్దు చేసి, వారిని తిరిగి తమ అసలు స్థానాల్లోనే విధులకు నియమించాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. రాబోయే ఆరు నెలల్లో స్వర్ణ గ్రామ--వార్డులకు స్పష్టమైన హద్దులు నిర్ణయిస్తామని తెలిపారు.ఏకీకృత కుటుంబ సర్వేను తప్పుల్లేకుండా పూర్తి చేయాలని, ఎక్క డైనా లోపాలు జరిగితే కఠిన చర్యలు తీసు కుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ సర్వే వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం ఉండదని స్పష్టం చేస్తూ, ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కుటుంబ సర్వే, వాట్సాప్ సేవలు, 'మనమిత్ర' ఆధార్ తదితర కార్యక్ర మాలపై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఎంపీడీవో లు, జోనల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారు లు సమర్థవంతంగా పర్యవేక్షణ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకో వాలని కోరారు.

ఈ సమావేశంలో జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి ఉషారాణి, జీవీఎంసీ అదనపు కమిషనర్ సత్య వేణి, జోనల్ అధికారులు, ఎంపీడీవోలు మరి యు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యానికి భద్రత

- రైతన్న మీకోసం వారోత్సవాల్లో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్, మార్చి 25:** సేంద్రీయ పద్ధతుల్లో చేసే ప్రకృతి వ్యవసాయం ద్వారానే మన ఆరోగ్యానికి భద్రత లభిస్తుందని పాడేరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పాడేరు మండలం డి.గొందూరు పంచాయతీ కరకపుట్టు గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' వారోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి అన్నదాత సుఖీభవ మూడో విడత, పీఎం కిసాన్ 22వ విడత ఆర్థిక సాయం అందిందా లేదా అనే విషయంపై రైతులకు అవగాహన కల్పించారు. సాయం అందని వారు తిరిగి పొందేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఆర్థిక సాయాన్ని వ్యవసాయ పనులకు వినియోగించి అభివృద్ధి సాధించాలని సూచించారు. రైతులతో జరిగిన సమావేశంలో గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ అధిక దిగుబడుల కోసం రసాయన ఎరువుల వినియోగం పెరగడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. దీని ప్రభావంతో మన జీవన ప్రమాణాలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనులు గతంలో అనుసరించిన ప్రకృతి వ్యవసాయ విధానాలను కొనసాగించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని సూచించారు.వ్యవసాయానికి పాడిపంట అనుబంధమైందని, పాడి వ్యవస్థను ప్రోత్సహించడం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, పాడేరు పిఎసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ (బుజ్జి), లగిసిపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, తెలుగు మహిళ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డిప్పల వెంకట కుమారి, స్థానిక సర్పంచ్, వ్యవసాయ అధికారులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## జనతా వారధి ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం

- తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నేత డా ,కె ఎన్ ఆర్



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 24 :**బిజేపి జనతా వారధి కార్యక్రమం ద్వారా గాజువాక తహసీల్దార్ శ్రీనివాసరావుకి వినతి పత్రం అందజేసిన బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచనల మేరకు ప్రజల సమస్యలను బిజేపి జనతా వారధి కార్యక్రమం ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసి వారి సమస్యలను పరిష్కానికి బిజేపి తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా బానోజీతోట సర్వే నెంబర్ 86లో ఇనాం భూముల రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు కృషితో జీఓ నెంబర్ 45 వచ్చిందని తెలిపారు. దాని ప్రకారం రెవెన్యూ అధికారులు సర్వే చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాదిత రైతులు నాగులకొండ కృష్ణచైతన్య , మద్ది బద్రీకృష్ణ , బిజేపి నాయకులు రామస్వామి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంతో 11 వ వార్డులో అవగాహన

**తడి పొడి ప్రమాదకర చెత్తలపై అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన: వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ నమ్మి బంగార్రాజు**





**విశాఖ తూర్పు,పెన్ పవర్,మార్చి24:** జీవీఎంసీ 11వ వార్డు పరిధిలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా జీవీఎంసీ కమిషనర్ ఆదేశాలతో తడి,పొడి, ప్రమాదకర చెత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ 11వ వార్డు కైలాష్ నగర్ ముస్తఫా కాలనీ,భరత్ నగర్ నిర్వాసిత ప్రాంతాలలో ప్రజలను సమీకరించి అవగాహన కార్యక్రమం నిర్వహించిన వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ నమ్మి బంగార్రాజు. ఈ సందర్భంగా తడి, పొడి, ప్రమాదకర చెత్తను వేరు చేసి ఇంటింటా వచ్చే క్లాప్ వాహనానికి అందజేయాలని, ప్లాస్టిక్ కవర్లకు పూర్తిగా గుడ్‌బై చెప్పి గుడ్డ, నార సంచులు వినియోగించాలని కాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన వార్డు, ఆరోగ్యమైన సమాజం సాధ్యమవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు,వినోద్,జగదీష్ సూపర్వైజర్లు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేరాలలో ఉచిత మెగా వైద్య శిబిరం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 24:** మండలంలోని దేరాల గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.పితాపురం చెందిన పెనుయేలు ప్రార్థన మందిర వ్యవస్థాపకులు ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. సుమారు వంద మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు, ఇంజక్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, ఎం. తమన్న దొర, వంతల రాజారావు, గేమిలి త్రినాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

